# శంకరుని మాయావాదం

శంకరునిమాయావాదం నాకొంచెం గూడా అవగతం కాలేదు మేడమ్! ఫిలాసఫీ తీసుకుని మాస్టర్‌డిగ్రీకై చదువుతున్న విద్యార్థిని గౌరి అన్నది.

నీకు వయస్సు తక్కువగదూ! లేమి యెరుగవేమో ముద్దుగా పెరిగావేమో. అన్నది ఆచార్య శంకరీబాయ్, అదెందుకుతీసుకున్నావు? మెయిన్స్‌గా? సోషియాలజీ, ఆన్త్రోపాలజీ వున్నాయిగా. ఇప్పుడు మార్చుకోపోనీ మొన్ననేగా తత్వచింతన మొదలెట్టావూ అన్నది నవ్వుతూ,

మీరు చెప్పండిమేడమ్ అప్పటికీ బుర్రలో కెక్కకపోతే మీసలహాపాటిస్తా మేడమ్ అన్నది గౌరి,

వెనకటికి ఐన్‌స్టైన్ మహాశయుడిని ఒకవిలేకరి యిలాగే అడిగాడట సాపేక్ష సిద్ధాంతం నాలుగు మాటల్లో చెప్పగలరా? దానికాయన విసుక్కోకుండా పైలోకవాసుల్ని అడుగునాయనా అన్నాడట

అదేమిటండీ! అలా అన్నారూ? అని చిన్నబుచ్చుకున్నాడు విలేఖరి.

మరెలా అనమంటా? రిలెటివిటీ అనేది నీకర్థమయేట్టు చెప్పటానికే నాలుగురోజులు పడుతుంది. సిద్ధాంతమంతా చెప్పేందుకు చాలా విషయాలు ఇప్పాలి.

అలాగా! గౌరీ! నీకర్థమయేట్టు చిన్నిపదాలలో చెప్పాలంటే, పెద్ద అద్దం ఒకచోటవుంచి చూస్తే యీసూక్కల్ భవనమంతా అందంగా అందులోకనబడుతుంది, తిరిగేమనుషులూ

వారిదుస్తులూ గూడానూ అలాగే మనను మాయ ఆవరించి వుంటే అంతానిజమని నమ్ముతాము అలాకనపడుతుంది అద్దం తీసేస్తే భవనమూ కనబడదు మాయ తొలగి పోగానే, సత్యం తెలిసిపోగానే అంతామిధ్య అంతామాయ అనిపిస్తుంది గారడీ వాడు అలాగే చూపుతాడు ఇంద్రజాలికుడూ అలాగే జాలం ఉపయోగిస్తాడు నిత్యమైనది దైవమొక్కటే తక్కినవివున్నట్టు కనిపిస్తాయి. పోతూవుంటాయి. అనుభవం మీద బాగా అర్థ మౌతుంది గారడీవాడు గొంతుకోసినట్టు చూపిస్తాడు నిజంగా కోయడు, పొరాణిలోముంచి కత్తిబయటికి తీస్తే రక్తంకారు తూనిపిస్తుంది. సర్కార్ అనే ఐంద్రజాలికుడు విద్యుత్ ఉంపం తో మనిషని సగానికి కోసినట్టు భ్రమ కల్పిస్తాడు తర్వాత మనిషిని బతికి లేనివచ్చిందని చూపిస్తాడు అదేజాలం మాయ. నిజంగా కోసింది పిండి బొమ్మని అది అడుగు అరలోకిపోతుంది పక్కనున్న అరజరిగిబొమ్మవున్న చోటికివచ్చి ఆ అరలోవున్న అమ్మాయిలేస్తుంది. అనిముగించింది శంకరీబాయ్.

గౌరి నవ్విందిగానీ ఆశ్చర్యపోయింది.

అంతనేర్పుంటుందీ మేడమ్! అనడిగింది,

ఉంటుందిగనకనే జాలంలో చిక్కుతావు అని లేచింది శంకరీబాయ్ అదిటీచర్స్ విశ్రాంతి తీసుకునేగది.

గౌరీలేంచింది కొంత కలవరపాటూ కలిగింది గౌరికి చూడాలి. అనుకున్నది.

గౌరికి వాళ్లవాళ్లు పెళ్లిచేశారు కట్నమక్కర్లేదు లాంఛనా లక్కర్లేదు, చీరలూ సారెలూ అవసం లేదు పెళ్లికి వచ్చిన

బంధుమిత్రాదులకు విందుయిస్తేచాలు మీతో బాంధవ్యమే గొప్పగా భావిస్తున్నాము. అన్నారట.

గౌరి తండ్రి యెగిరి గంతేశాడు పెండ్లికుమారుడు మీ అమ్మాయి నాకునచ్చింది నేను ఆశించినవన్నీ మీఅమ్మాయిలో వున్నాయి. అన్నాడు,

గౌరితల్లి మురిసిపోయింది. అల్లుడు పచ్చగా, బొద్దుగా, ఠీవిగా, సూటూ బూటూ, కారూ మేడా, వంటమనిషి, కుక్క, నౌకర్లు, బొక్కసంలో పదిలక్షలరొక్కం, అన్నీ విని చూసి పోయింది తల్లిమీనా.

తండ్రి వెంకటాయిగారు, పెళ్లికి యెంత మంది తరలి వస్తారు? అని అడగటం గూడా మరిచిపోయాడు అంత సంబర పడ్డాడు తనల్లేనే తనకూతురూ సంబరపడటంలేదనీ ముభావంగా వున్నదనీ గమనించాడు వెంకటాయిగారు,

చదువుచాల్లే పాసైనావు, ఇంకపరిశోధనచేయాలని అర్జీ పెట్టకు అని గద్దించి, పెళ్లికి సిద్ధంకమ్మన్నాడు.

ఇప్పుడే యెంపెళ్లీ? కెరీర్ ముందూ గృహస్థాశ్రమం తర్వాతా. అనిగౌరడిగితే తల్లి మీనా విన్నది.

ఇంకానయం అసలేవద్దన్నావుగాదు వాళ్లు కావాలనీ చేసు కుటామనీ అడిగినప్పుడే చేయాలి. వాళ్ళను తరిమేసి ఇంకా మంచి సంబంధ మొస్తుందేమోనని యెదురు చూడమంటావా? అని కసిరింది.

దగ్గర్లోనే ముహూర్తముందన్నాడు పురోహితుడు లగ్గం పెట్టించాడు. హడావుడిగా శుభలేఖలచ్చొత్తించి, పోస్టుడొక్కులో పడేయించి పెళ్లి అయిపోయిందని మురిశారు.

పిల్ల అత్తవారింటికి వెళ్లీప్పుడు, తల్లిమీనా తోడువెళ్ళింది. గృహప్రవేశం తంతుచూసి దవడలు నొక్కుకున్నది. పురోహితుడికి ఫీజుయిచ్చారంతే యెపదార్థాలు బావుచేయించకుండా వాళ్లేవంటల చేసి వడ్డించారు మారువడ్డవలేదు విస్తళ్లుతీస్తుంటే చూడలేక మీనా సాయపడింది.

ఇంటిదగ్గర వెంకటాయిగారు పెళ్లిఖర్చులూ, విందుకైన ఖర్చులూ కూడి మూర్ఛపోయినాడు అంతమందివస్తారనుకోలేదు. విడిది పెద్దదేయిచ్చాడు కాని చాలలేదన్నారు పొద్దున కాఫీఫలహారం తొమ్మిదిన్నరవరకూ, మధ్యాన్నం విందు భోజనం విడతలు విడతలుగా నాలుగింటివరకూ జరిగింది అయిదు నించీ కాఫీ ఫలహారం. రాత్రితొమ్మిదింటికి భోజనం పదకొండు వరకు జరిగింది.

పట్నం పరిసరాలు చూడాలని హుకుంచేశారు మగపెళ్లివారు బస్సులు, కార్లు, టాక్సీలు, ఆటోలు పట్టుకుని అందించాల్సివచ్చింది.

కట్నానికే ఒప్పుకుని చేస్తేబాగుండేదేమో అనుకున్నాడు ఆవేశపడి తెలివితక్కువగా ఖర్చుచేశానే అని కుమిలి మంచమెక్కాడు వెంకటాయిగారు.

మనుగుడుపులూ మః ట్టిద్దర్లూ ముగించుకుని మీనాకన్నీళ్లు తుడుచుకుంటూ వచ్చింది.

వాళ్ళనీ సమిష్టికుట్టు ఇముండి వియ్యంకునికి యిద్దరు భార్యలు సంతానమిచ్చి దివికేగారుటా, ఉన్నామె మూడో సతిమణి ముగ్గురూ మేనగోడళ్లేట ఒక్కొక్క మేనగోడలు

తొమ్మిదిమందిని స్త్రీవెరసి నక్షత్రాల్లాగా సంతానం లెక్క తేలింది డాబులకి పోయి, దర్పానికి లొంగి మనమింత ఖర్చు చేశామా, పంటలూ వడ్డనా వాళ్లేకానిచ్చారు. పైవారెవరూ వచ్చినట్టు లేదు మేనత్తలు పింతల్లులూ, మేనగోడళ్లూ ఆడంగులు చాలా మంది వచ్చారు సత్యనారాయణ వ్రతం గూడా అల్లుడిగారి పవితన్నే పూజావిధానం చదువుతూచేయించాడు. మనం పెట్టిన బట్టలేకట్టుకున్నారు, మీరు సరిగా విచారించలేదేమో భ్రమ కలిగిందేమో!

ఉండబట్టలేక వియ్యాలవారు తెలియజేయకపోయినా సూడిదలిచ్చి కూతుర్నింటికి తెచ్చుకుందామని వెళ్ళింది మీనా అందరూ యెవరిపనుల్లో వారున్నారు. పలకరింపూ తక్కువే ఇల్లంతాతిరిగి మీనా దొడ్లోకెళ్ళింది.

పెద్దరోటిముందుకూచుని పప్పురుబ్బుతున్నది గౌరి తల్లిని చూసికుర్చీపీటమీదనించి లేచి. ఆపీట తల్లి కిచ్చికూచోమ్మా! అన్నది చెరిగినజుత్తు చెరిగిన కుంకుమ బొట్టూ చెమటతో తడిసిన జాకట్టూ మాసినచీరా కళ్లనీళ్లాపుకుంటున్నది కూతురు.

రాత్రి పడగ్గదిలో మంచంమీదున్నది కూతుర తల్లివీపు మీదరాస్తూ పక్కనేపున్నది అల్లుడొచ్చాడు.

యెప్పుడొచ్చారు? ఉత్తరం పడేసిరావాలి ఇప్పుడే తీసికెళ్లారా? యేడోనెలేగా మాకేమీ అచారాలూ తెలియవు అనవాయితీలు లేవు కావాలంటే మీరు వేసుకోవచ్చు అని కుర్చీలో కూచున్నాడు,

అలాగే కానీయండి అల్లుడుగారూ! నేనే చేసుకుంటా గానీండీ, యిప్పుడంతా మెషీన్లు కొనుక్కుంటున్నారే, మీకు యిష్టంలేదా? కరెంట్ పొదుపు చేయాలనా? అన్నది,

గ్రైండర్ కొనలేదు పప్పురుబ్బిస్తున్నారంటున్నారా? మీ అమ్మాయికి మీరేకొనివ్వాలి అమేకల్పించుకుని రుబ్బుతుంది యెవరిక్కావాలంటె వారే రుబ్బుకుంటారు నీకెందుకు చూస్తూ కూచో అని చెప్పాను నాకు మోటర్ సైకిల్ కొనుక్కోవాలని వున్నది ఆకోరిక తీరటంలేదు డబ్బు మిగలటంలేదు. ఇప్పుడు కోనాలని హడావిడిగా రెండు మెతుకులు తిని పరిగెత్తాల్సి వస్తున్నది, అన్నాడు నవ్వుతూనే.

కొనిపెట్టమని అడుగుతున్నాడని అర్ధమైంది మీనాకి ఇదేనా కట్నమక్కర్లేదని గొప్పాలు చెప్పటం అనుకున్నాది పైకియేమీ అనలేదు శ్రమపడింది. వేడుకచేయాలని, పేరంటం పిలిచివచ్చింది చలిమిడిచెసింది తాంబూలాలు కట్టింది కూతుర్ని కుర్చీలో కూచో బెట్టి చెరగుపట్టను చలిమిడి, శనగలు పండుతాంబూలం కొత్తచీరా జాకట్టూబొట్టుపెట్టియిచ్చింది. పసుపు పొట్లం కట్టియిచ్చింది.

తీసికెళ్ళేందుకు మంచిరోజురావాల్సి వచ్చింది. కూతురు పని అందుకోకండా తానే దాని బదులు పని చేసిపెట్టి నవ్వింది మీనా వియ్యపురాలు సరసమాడింది.

కూతురు కండిపోతుందనా మీరందుకున్నారు వనీవదిన గారూ? నాకూతుళ్లు చేసుకోటం లేదూ? మీకూతుళ్లు చేస్తున్నారు చూస్తున్నానుగానండీ వదివగారూ, పాతకాలంలో నాచిన్న

వ్పుడు, కొత్తకోడల్ని, నీఅబ్బ చేస్తాడనుకున్నావా? నీతాత చేస్తాడను కున్నావా? అని పని చేయించేవారు మాఅమ్మాయి అబ్బవచ్చేవాడేగానండీ వదినగారూ పిల్లపెళ్ళిచేసి మంచ మెక్కరా, యింతమటుకు దిగలేదు ఇంక తాతవచ్చేవాడేమో గానీ తాతకి గుడ్డీ చెముడూ మూగా పిచ్చీ, చాలక కాళ్లు వంకర్లుపోయాయి అందుకని నేనేవచ్చా పిడిరాయిల్లేవున్నాగా మీకు చత్వారం రాలేదుగా కళ్లజోడు ధరించటంలేదే. నేను కనపడటంలేదూ? అని బట్టలారేయటానికి వెళ్ళింది,

వియ్యపురాలు నోరుపడిపోయి సట్టుండిపోయింది.

తానేపోయి టాక్సీ మాట్లాడితెచ్చింది మీనా,

తన హోదాచూపాలని వియ్యంకుడు ఇప్పుడే తీసికెళ్లాలా అన్నాడు.

మా ఆచారప్రకారం అయిదో నెలలోనే తీసికెళ్లాలి అన్నగారూ! మీకు ఆ శికం పడేయించే ఆచారమేలేదని అర్థమైంది పోనీ వోజీతగాడిద్వారానన్నా కబురూలేదూ కాకరకాయా లేదన్నగారూ! పోనీ మావూరువచ్చే వాళ్ళందినా మిఅమ్మాయికి గాజులు తొడిగించి, పసుపుకుంకమిచ్చి తీసికెళ్ళమని చెప్పివంపే ఆనవాయితీ గూడా లేనట్టే బిడ్డల్నిగనే ఆచారమన్నా వున్నది దానికే సంతోషించా ఇప్పటినించే యేం పిల్లలూ, రాగానే కనటం మొదలెట్టావే. ఇంట్లోచాలామంది పిల్లలున్నారే నువ్వూ కనాలా వాళ్లను ముద్దుగా చూసుకుంటే చాలదూ? అని గర్భనిరోధకమాత్రలు కొనివ్వలేదు. అందుకు కూడా సంతోషించా తల్లిని గదూ. మనమడిని యెత్తుకోవాలమంటుంది అలా అంటూ కూతుర్నివో చేత్తోనూ. దానితోలు పెట్టె

ఓ చేత్తోనూ పట్టుకుని కారువేపు వెళ్ళింది మీనా కారులో వెనుక సీటులో కూతుర్ని కూచో బెట్టి, పెట్టెడిక్కీలో పెట్టి తలుపుమూసి వచ్చి కూతురువక్కన కూచుని తలుపుమూసి పోనీ అన్నది

వియ్యం కుడికాళ్లకు పక్షవాతమొచ్చి పట్టుకుర్చీలోంచి లేవలేకపోయాడు.

గౌరి బెడ్‌రూమ్‌లోకి రావటంలేదనీ, పనిచేసి అలిసిపో యెక్కడో చాపమీదపడుకుని నిద్రపోతున్నదనీ గమనించాడు భర్త నరహరి.

హాలులో పిల్లలిద్దరిపక్కలు సర్ది పడుకోబెడుతుండగా చూసి పిలిచాడు నరహరిభర్త.

యేమిటి నీవుద్దేశం? సెక్స్‌వుపయోగించి మనిషినిలొంగ దీయాలనా? వేరుపడితే మేలురా మగడా! అన్నదట నీవంటిది మావదిన యిలాబ్లాక్ మెయిల్ చేయాగానే మాఅన్న నిష్కర్షగా విడిబడేదిలేద్ విడిబడెదిలేద్! అని చెప్పేశాడు. అన్నాడు నవ్వుతూ

ఐ,సీ. అని మంచం మీద పడుకున్నది. గౌరి

అయిదోనెల అని గ్రహించాడు మగడు.

డెలివరీకి మీఅమ్మవచ్చి తీసికెళ్తాందా? నేను దింపి రావాలా? అన్నాడు మీద చేయివేస్తూ.

రెండూ అక్కర్లేదు. ఇక్కడే డెలివరీకానిస్తా మన పక్క బిల్డింగ్‌లో రమాదేవి అని ఒకలేడీడాక్టర్ నర్సింగ్‌హోమ్ పెట్టు కున్నది ఆమెనాచిన్ననాటి సహాధ్యాయి యండీ డి.జి.వొ. అంద రితో పరిచయం చేసుకున్నది నర్స్‌ని పెట్టుకున్నదట వాళ్ళ

ద్దరూ వచ్చి చూసిపోతూ వుంటారట టైమ్‌కితానేవచ్చి తీసి కెళ్ళుందట నార్మల్ డెలివరీకి వక్కా ఆకూయిస్తే చాలు అన్నది. తక్కిన ఖర్చులన్నీ మందులు మీవేగదా అని నవ్వింది. తీసి కెళ్లానికి మాఅమ్మరాదు. తొలికాన్పుకి తొంఖై పెట్టి వేడుకవేస్తే మలికాన్పుకి మొహాన బొట్టయినా లేదు అని వాపోయిందిట ఒకమ్మాయి మావదినకు డెలివరీరోజులు మాకు సరినెలలేకా యిటారాదు అన్నారు. నాచెల్లీ అప్పావచ్చేశారు చేసినెలలిద్ద రికి అయిదూ యేడూ చెయ్యలేక ఇడుతున్నదిట అమ్మనాన్న కోసంవైద్యుడు యింటికి రావాల్సి వస్తున్నదట అని నవ్వుతూ లేచి లైటార్పి వచ్చింది గౌరి.

హాస్యాలాడుతున్నదని తలచాడు భర్త.

అన్నంతపనీ చేసింది గౌరి రమాదేవి ఆపాలని చూపినా ఆగక పదకొండోరోజు యింటికి వచ్చి స్నానంచేసింది.

పిల్లకు మూడోనెల వెళ్లింది.

గౌరి చూస్తుండగా అన్నకొడుక్కి మూడువేలూయిచ్చి అన్నాడు నరహరి వాము హాస్టల్ బిల్సు చెల్లించక బాకీపడ్డాడు మీబాబాయి పెద్ద ఉద్యోగం చేస్తుండగా బాకీపడ్డావేం? అని నవ్వారుట వాడికి చిన్నతనంగాతోచింది నాతోచెపితే డబ్బు కట్టేయుమని యిచ్చా సమయానికి వాళ్ళనాన్న దగ్గరలేదుట చేతులో కొచ్చినప్పుడిస్తాలే. యేదోపాకుచెప్పు అన్నాటడ మా అన్నచస్తేఅప్పుచేయడు అని పెద్దగానవ్వాడు నరహరి

"ఐసీ" అన్నది గౌరి.

తనపాత బంగారు గాజులు మెరుపుపోయి అరిగిపోతే నగలషాలో అమ్మి సన్నని చిన్నగొలుసు కొనితెచ్చింది. పిల్ల మెళ్లోవేసి గాను తొడిగింది.

అది చూడనే చూశాడు భర్త దానికి గొలుసెందుకూ? ఆరోగ్యంగానే వున్నదిగా గొలుసుకోసం దాన్నెత్తుకుపోయి గొంతునులిమి చంపుతారు దొంగలు తీసేయ్ అని నవ్వాడు.

గదిలోపెట్టి తాళంవేస్తా లెండి పిల్లని ఆడపిల్లయింటికి లక్ష్మిఅని బంగారముంచుతారు వంటిమీద, నాపాతగాజులిచ్చి తీసుకున్నా పైనడబ్బేమీ వేయలేదు. మీపెద్దమ్మవస్తే మీరు ఆమె చేతిలో వెయ్యివుంచి పంపలేదూ? అలాగే యిదీను, అని దీర్ఘంతీసింది.

మా పెద్దమ్మ పెద్దదైపోయింది కొడుకులతో వైరంపెట్టుకున్నది తెలివితక్కువగా కూతురింటికిపోదూ నామోషి నేను పోగానే నాశవాన్ని ప్రైవేట్‌హాస్పటల్‌కి శవాలు కోసి చదువు చెప్పేందుకు అమ్మేసెట్టున్నారు కొడుకులు ఇపుడు చాలామంది ముసిలిమండల్ని అలాగే అమ్మి పదివేలు రొఖ్ఖంచేసుకుంటున్నారుట నీకు వార్త అందగానేవచ్చి నన్నుతగలేయాలిరా నరహరీ నాకొడుకుల్ని రానీయకు అనియేడిచింది అందుకని యేడుపు మాన్పిద్దామని యిచ్చా అదివదిలేయ్ మనంబజారు పోవాలి నువ్వుతయారుకా నీకూతుర్ని మాఅమ్మచూస్తుందిలే చంకనవేసుకు రాక్కర్లేదు, అని వుత్సాహంగాలేచాడు నరహరి

యెందుకు బజారు?

నాచివరి చెల్లెలు తానే వరునియెన్నుకుని పెళ్లిచేసుకోబోతున్నది దానికిమంచి పట్టుచీర పెట్టలి? సివిల్‌మారేజ్ ఖర్చుండదు చీరన్నా పెట్టద్దూ నువ్వుసెలెక్టు చేతువు గాని.

నా దగ్గర డబ్బులేదు, అన్నది గౌరి.

నీడవ్వెవడిక్కావాలి వదినవు పెద్దదాని వీయే దైనా పెళ్లిజెం టివ్వకపోతుందా? అని అనుకుంటుంది అనిబయలుదేరదీశాడు.

డోవలో ఒకకొట్లో మంచి స్టాండ్‌వుయ్యాల వైటిమెటల్‌ది మెరస్తూ కంటబంది, గౌరి అవుయ్యాల చూపికొందామన్నది.

సుబ్బ్వాక పిల్లను కన్నప్పుడల్లావుయ్యాల కొనిపెట్టాలా? అని నవ్వి ముందుకెళ్లాడు మొగుడు.

వద్దులెండి. అంటూ వెనకాలే నడిచింది గౌరి. ఆ కంచి పట్టుచీర యెనిమిదివేలు దానికితగిన బ్లాజ్‌పీస్ వెయ్యి కొట్టు వాడు పొట్లకట్టి యిచ్చాడు.

వారం రోజుల తర్వాత గౌరి వెదురువుయ్యాల రంగులది తాళ్లుకొని తానే, సీలింగ్‌కి వున్న రింగులకి తాళ్లుకట్టి వుయ్యాల అమర్చింది వక్కవేసి కూతురిని సరస్వతిని అందులోవుంచింది సరస్వతికి పాలవళ్లువస్తున్నై దానిమ్మగింజలల్లే వుంటాయి. ఊయ్యాలవట్టుకు నుంచోవాలని చూస్తున్నది,

నరహరి ఆఫీసునించి వచ్చిహాలులో వూగుతున్నవుయ్యాల చూశాడు. పకాపకనవ్వాడు,

దానికినడక వస్తుంటే వుయ్యాలెందుకూ? యెంతపెట్టి కొన్నావేం. వుయ్యాలా? అన్నాడు,

యెనిమిదివేలు తాళ్లువెయ్యి అని నవ్వింది గౌరి,

ముగ్గురుపిల్లన్నీ తీసుకుని, చివరిచెల్లెలి పెళ్లికి పుట్టింటికి వచ్చింది గౌరి తల్లికి పెళ్లిపనులతోసాయపడింది తండ్రికి సేవ

చేసింది. తండ్రి కొంతతేరుకుని లేచితిరుగుతున్నాడు. కూతురు గౌరి తండ్రికాళ్లు తైలంతోతో రాస్తున్నది. వాపు చూపుతున్నాయని రాస్తున్నది,

అన్నిటి కిందా యెనభై వేలని, స్థిరపరిచి, నలుగురు పెద్దలనూ, బంధువులనూ వెంటబెట్టుకెళ్లియిచ్చేసి, నిశ్చితార్థం చేసివచ్చామమ్మా, మీఅమ్మావచ్చింది. నీపెళ్లికి చేసిన పొరపాటు మళ్లా చేయకుండా పెళ్లికి యెంతమంది తరలివస్తారని అడిగాను. ఇరవై మందికంటెరారు అని చెప్పారు ఒకరోజుపెళ్లి నగలసంగతి మేమెత్తలేదు వారే అయిదువెలిచ్చి పెళ్లికూతురుకి న గ లు కొ నం డి. అన్నారు. అయిదువేలకేమి నగచెస్తాయి గౌరీ! నీపెళ్లికయిన అప్పులుతీర్చటానికి పొలమమ్మాల్సి వచ్చింది నీ పెద్దచెల్లెలు జాబ్ చేస్తున్నానని వ్రాసింది ఆమెకక్కడ బాగాలేదేమో వచ్చేస్తానని సూచిస్తూ వ్రాసింది. అల్లుడుగారు రాలేదేం? శుభలేఖపంపామే అన్నాడు మర్యాదగా

నేమ రమ్మని అడగలేదునాన్నా తానే డబ్బులేదును వెళ్ళిరా అన్నారు ఒక్కిన వాళ్లూ వస్తామనలేదు నన్నూ ఆపేయాలనేచూశారు తాని తమ సుపుత్రుడు అవలేదని పస్తాయించారు అమ్మ, నాకొడుక్కి ప్రెజెంట్ చేసిన గొలుసూ వుంగారం తెగిపోయి విరిగిపోయాయి అవి అమ్మివచ్చాను చెల్లికి పట్టు చీరారవికా తెచ్చాను అమ్మ గదాలచీర కావాలన్నది అది తెచ్చాను అని తలవంచుకున్నది గౌరి,

పిచ్చితల్లి అని తలనిమిరాడు తండ్రి. అంతామిథ్య అంతా మాయతల్లీ మీఅమ్మామునువటల్లే ఆపేక్షలేదు గౌరవ

తలూలేదు ఇంకభూములూ లేవు రొఖ్కమూలేదు పనికిరానివాడి నయాను. సాధిస్తూ. కసిరికొడుతూ యేదో యింత వుడకేసి నా మొహానహో రాస్తున్నాది.

అంతేనానా్న! అంతావమాయ. లే నిది వున్నట్టు కనిపిస్తుంది. అంతాపో యేవారమే. అల్లుడిగారిలో యేదోవుందని భ్రమపడ్డాము యేమీలేదు, అద్దంలోబొమ్మ చూసి అది నిజమనుకున్నట్టవ్నది అద్దంతీయగానే బొమ్మాలేదు నాచిన్నప్పుడు, మాపొ్రఫెసరుయిలా చెపితే నవ్వుతూ, చూడాలి అర్ధంగాలేదు అనుకున్నాను. చూచాను అర్ధమైంది వదుకొనానా్న ఫోను వేయనా? ఇంకా పెళ్లిపెద్దగా చాలా పని వున్నదినీకు అన్నది గౌరి.

కథా నిలయం
5245
శ్రీకాకుళం

-)(-)(-